# రిటైల్ రంగంలో
# ఆదిత్య బిర్లా రిటైల్ దక్షిణ్ గట్టి పట్టు




ప్రొడక్ట్ గురించి వివరిస్తున్న థామస్

విశాఖపట్నం,
మార్చి 6, ప్రభాతవార్త

ఆదిత్య బిర్లా రిటైల్ దక్షిణ్ భారతదేశంలో రిటైల్ రంగంలో గట్టి పట్టు కలిగి వుందని, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో ఐదు లక్షల చదరపు గజాల అడుగులకు మించిన విస్తీర్ణంలో 377 స్టోర్లు కలిగి వున్నాయని సంస్థ సిఇఒ థామస్ వర్గీసె అన్నారు. శుక్రవారం నగరంలో ఒక హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో మోర్ సూపర్‌మార్కెట్ల్ 150 ఉండగా విశాఖలో 30 స్టోర్లు వున్నాయన్నారు. 2008లో విశాఖలో తాము వ్యాపార రంగంలో ప్రారంభమయ్యామని, గతంలో త్రినేత్ర సూపర్‌మార్కెట్ పేరిట వుండగా, వీటిని తాము టేకోవర్ చేసిన తర్వాత ఇప్పుడు మోర్ మార్కెట్లుగా అవతరించాయన్నారు. వినియోగ దారులకు అవసరమైన అన్ని రకాలు కూరగాయలు, పండ్లు, ఇతర వస్తువులు, సరమైన వస్తువులను నాణ్యమైన ధరలకు అందిస్తున్నామన్నారు. ఇంకా మంచి వస్తువులను అందించే ఉద్దేశ్యంతో రైతులతో నేరుగా ఒప్పందం కుదుర్చుకుం దన్నారు. మోర్ తన సోంత లేబుళ్ళు కింద కొనుగోలుదారులకు విస్తృత స్థాయి ఎంపికతో కూడిన ఉత్పాదనలను అందిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో సంస్థ ఆర్ఎం శశికుమార్, టిఎం దినేష్, తదితరులు పాల్గొన్నారు.




మోర్‌లో విక్రయించే ప్రొడక్ట్‌లు